సూర్య 17వ వసంతంలోకి
www.suryaa.com
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
మంగళవారం 15, అక్టోబర్ 2024 పేజీలు - 8

# కంట్రోల్ రూమ్ బాగా పని చేయాలి

జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి





**నల్గొండ జిల్లా బ్యూరో**

ఈ వానాకాలం ధాన్యం సేకరణ పై ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ బాగా పని చేయాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి ఆదేశించారు. సోమవారం ఆయన వానకాలం ధాన్యం సేకరణకు సంబంధించి సమాచారం, ఫిర్యాదుల స్వీకరణకు ఉద్దేశించి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉన్న జిల్లా పౌర సరఫరాల అధికారి కార్యాలయంలో ఏర్పాటుచేసిన కంట్రోల్ రూమ్‌ను ప్రారంభించారు. ఈ వానాకాలం ధాన్యం కొనుగోలులో ఏవైనా సమస్యలు తలెత్తిన రైతులు లేదా ఇతరులు ఈ కంట్రోల్ రూమ్‌లో ఏర్పాటు చేసిన, 24 గంటలు పని చేసే ఫోన్ నెంబర్ 9963407064 నంబర్‌కు ఫోన్ చేసి తెలియజేయవచ్చని కలెక్టర్ తెలిపారు. ఈ కంట్రోల్ రూమ్ ఉదయం 8 గంటల నుండి రాత్రి 8 గంటలకు పని చేసే విధంగా రెండు విడతలలో విధులు నిర్వహించేలా సిబ్బందిని నియమించడం జరిగిందని, ఈ కంట్రోల్ రూమ్‌లో వ్యవసాయ, మార్కెటింగ్, పౌరసరఫరాలు, రెవెన్యూ తదితర శాఖలకు సంబంధించిన సిబ్బంది పని చేస్తారని స్పష్టం చేశారు. ముఖ్యంగా కొనుగోలు కేంద్రాలలో ఏదైనా ఇబ్బందులు ఏర్పడిన, లేదా ఎక్కడైనా ధాన్యం కొనుగోలు జరగకపోయినా వెంటనే కంట్రోల్ రూమ్‌కి ఫోన్ చేసి తెలియజేయవచ్చని, సంబంధిత అధికారులతో ఆ సమస్యను పరిష్కరించేందుకు వెంటనే చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ వెల్లడించారు. అదేవిధంగా రాష్ట్రస్థాయిలో సైతం ధాన్యం సేకరణ, కొనుగోలుకు సంబంధించి ఫిర్యాదుల స్వీకరణకు రాష్ట్రస్థాయిలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, రాష్ట్రస్థాయి కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1, 9, 6, 7 లేదా 180042500333 నంబర్‌కు ఫోన్ చేసి తెలియజేయవచ్చని ఆయన స్పష్టం చేశారు.

## వెయిట్ లిఫ్టు చాంపియన్

# కందుల తేజస్వినినీ అభినందించిన కలెక్టర్, అదనపు కలెక్టర్

**నల్గొండ జిల్లా బ్యూరో**



డబ్ల్యూపీసీ (వరల్డు పవర్ లిఫ్టింగ్ కాంగ్రెస్) ఆద్వర్యంలో హైదరాబాద్‌లో నల్లకుంటలో జరిగిన అంతర్‌రాష్ట్ర తెలంగాణ జిల్లాల వెయిట్ లిఫ్టింగ్‌లో మొదటి చాంఫియన్ షిప్‌ను నల్లగొండకు చెందిన కందుల తేజస్వినిగౌడ్‌నీ కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్ శ్రీనివాసులు అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ టీమ్ 3 కేటగిరి మిగతా 2లో

# స్వర్ణ గిరి దివ్య క్షేత్రంలో శ్రీ సుదర్శన నారసింహ హవనం



భువనగిరి, మేజర్‌న్యూస్ : చతుర్దశ భువనాధీశుడైన స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి ప్రాతః కాలంలో అర్చక స్వాములు సుప్రభాత సేవను ఘనంగా నిర్వహించారు. సుప్రభాతసేవ అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు, ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువుతీరినట్టి గోపృష్ట దర్శనాన్ని చేయించడం జరిగింది. సోమవారం 5:45 నిమిషాలకు శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నిత్యారాధన నిమిత్తం అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో సువర్ణ బిందె తీర్థమును బంగారపుబావి నుండి తీసుకువచ్చారు. ఉదయం 7 గంటలకు స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి వేయి నామాలను స్తుతిస్తూ సహస్రనామార్చన నిర్వహించారు. సోమవారం ఉదయం స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో అర్చక స్వాములు శ్రీ సుదర్శన నారసింహ హవనంను నిర్వహించారు. ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు స్వర్ణగిరి నిత్య నూతన వధూవరులైన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారిని పట్టు పీతాంబరాలను దరింపజేసి, మణిమయ శోభిత స్వర్ణాభరణాలతో, సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి శ్రీవారి వైభవోత్సవ మండపం నందు శ్రీ స్వామివారి నిత్య కళ్యాణమహొత్సవాన్ని అర్చకస్వాములు అంగరంగ వైభవంగా నిర్వహించారు.భక్తులు శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహొత్సవాన్ని కన్నుల పండుగగా తిలకించి ఆనంద పరవశులైనారు. ప్రతిరోజు స్వర్ణగిరిలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణలో భాగంగా మంగళవారం సుమారు 4500 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సోమవారం సాయంత్రం 6: 30 నిమిషాలకు స్వర్ణ గిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడ విధులలో ఊరేగిస్తూ వేదమంత్రోచ్చారణలతో, భక్తుల గోవింద నామస్మరణలతో స్వర్ణ గిరీష్యునికి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. తిరువీధి ఉత్సవ సేవ అనంతరం శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్నదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో శ్రీ స్వామివారికి మంగళహారతులు సమర్పించారు భక్తులు నయనానందకరంగా శ్రీవారినీ దర్శించుకున్నారు. సోమవారం స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు పలువురు ప్రముఖులు.

# ప్రజావాణిలో వచ్చిన సమస్యలను త్వరగా పరిష్కరించాలి

## - కలెక్టర్ హనుమంతు



భువనగిరి, మేజర్‌న్యూస్ : ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పెండింగ్ లేకుండా త్వరగా పరిష్కరించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతు కె.జెండగే జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల ప్రజల నుండి వచ్చిన 18 దరఖాస్తులను స్వీకరించారు. అందులో రెవిన్యూ శాఖ 6, జిల్లా పంచాయతీ అధికారి 4,జిల్లా ఎంప్లాయ్ మెంట్ 3 డిఇఇ హౌసింగ్, మున్సిపాలిటీ, అటవీ శాఖ, పోలీస్ శాఖ,ఆరోగ్యశాఖ నుండి ఒక్కొక్కటి చొప్పున రావడం జరిగింది. ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ పి.బెన్ షాలోమ్, జిల్లా ముఖ్య కార్య నిర్వహణ అధికారి శోభారాణి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# పోలీస్ గ్రీవెన్స్ డేలో పలు ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

**నల్గొండ జిల్లా బ్యూరో**



ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డేలో బాగంగా ఈ రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 25 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. ఈ రోజు వచ్చిన పిర్యాదులు భూ సమస్యలు, భార్య భర్తల మధ్య విభేదాలు, ఫైనాన్స్ సమస్యల పైన పిర్యాదులు రావడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్‌కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి చట్ట పరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాదుదారునికి భరోసా,నమ్మకం కలిగించాలని అన్నారు. ఎవరైనా చట్టవ్యతిరకమైన చర్యలు చేస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగించే వారి పట్ల కటినంగా వ్యవహరించాలని అన్నారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్‌లైన్‌లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

# పోలీస్ స్టేషను సబ్ డివిజన్‌గా మార్చడం పట్ల హర్షం



మోత్కూర్, మేజర్‌న్యూస్ : మోత్కూర్ పోలీస్ స్టేషన్‌ను అప్ గ్రేడ్ చేసి సబ్ డివిజన్‌గా మార్చే ఆలోచన పట్ల కాంగ్రెస్ జిల్లా మహిళా నాయకురాలు కర్నే జ్యోతి వీరేశం హర్షం వ్యక్తం చేశారు. సోమవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ స్థానిక పోలీస్ స్టేషన్‌ను అప్ గ్రేడ్ చేయడం వల్ల ఈ ప్రాంతంలో క్రైమ్ రేట్ తగ్గడానికి అవకాశం ఉంటుందని, ఇక్కడి ప్రజలు చౌటుప్పల్‌కు వెళ్లకుండా సమస్యలకు ఇక్కడే పరిష్కారం దొరుకుతుందని, దీంతో ప్రయాణ భారం తగ్గుతుందని అన్నారు. సబ్ డివిజన్ కళను సహకారం చేస్తున్న మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి, ఎమ్మెల్యే మందుల సామేల్, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, జిల్లా డిసిసి అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డికి, పోలీస్ శాఖ ఉన్నతాధికారులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

# స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సాయం



శాలిగౌరారం, మేజర్‌న్యూస్ : మండలంలోని తుడిమిడి గ్రామానికి చెందిన బండారు సత్యనారాయణ ఇటీవలె రోడ్డు ప్రమాదంలో మరణించాడు. ఇంటి పెద్ద దిక్కు కోల్పోయిన బాధలో ఉన్న సత్య నారాయణ కుటుంబానికి 2001 -2002 పదవ తరగతి బ్యాచ్ తోటి స్నేహితులు అండగా నిలబడ్డారు. 50 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో పొన్నాల కోటేశ్వర్, గిరగాని సురేష్, చౌగోని జానయ్య, జిట్టబోయిన పరశురాములు, చౌగోని అశోక్, బండపల్లి జానయ్య, వంగూరి రవి, కంబాల వీరభద్రయ్య, బండి నరసింహస్వామి,ఈదుల సైదులు, పవన్, శంకరాచారి తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి

నూతనకల్, మేజర్‌న్యూస్ : ప్రైవేట్ ఎలక్ట్రికల్ టెక్నీషియన్స్ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని తెలంగాణ ప్రైవేట్ ఎలక్ట్రికల్ టెక్నీషియన్స్ ఫెడరేషన్ (డిపిఈ టిఎఫ్) సూర్యాపేట జిల్లా అధ్యక్షులు తోట శ్రవణ్ కుమార్ అన్నారు. సోమవారం మండల తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ శ్రీనివాసరావుకు మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రైవేట్ ఎలక్ట్రిషన్ టెక్నీషియన్స్ రాష్ట్రవ్యాప్తంగా ఎదుర్కొంటున్న సమస్యలపై వినతిపత్రం అందజేసి మాట్లాడారు.ప్రతి ఒక్క ఎలక్ట్రిషన్ లేబర్ కార్డు తీసుకొని ప్రభుత్వ కార్మిక సంక్షేమ శాఖ ద్వారా అందే పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తహసిల్దార్ సానుకూలంగా స్పందిస్తూ రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి మీ సమస్యలను తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు షేక్ జానీ పాషా,గౌరవ సలహాదారులు రాగి బ్రహ్మచారి, మండల అధ్యక్షులు మైదం జానయ్య, ఉపాధ్యక్షుడు సంద వెంకన్న, సహాయ కార్యదర్శి బూడిద సైదులు, సీత దిలీప్, రాగి మధు, రాగి శంకర్, ఎండి నాసిక్, సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# అరుణోదయ నాగన్నకు జాతీయ పురస్కారం రావడం పట్ల హర్షం వ్యక్తం



నూతనకల్, మేజర్‌న్యూస్ : అరుణోదయ నాగన్నకు యుద్ధగీతి సుద్దాల హనుమంతు జానకమ్మల జాతీయ పురస్కారాన్ని సుద్దాల ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో అరుణోదయ నాగన్నకు ప్రకటించడం హర్షించదగ్గ విషయమని, ప్రజల పాటై ప్రజల గొంతుకై గత 50 ఏళ్లుగా పాటలే ప్రస్థానంగా సాగినటువంటివాడని అరుణోదయ నాగన్నకు సుద్దాల ఫౌండేషన్ తరపున అరుణోదయ నాగన్నకు జాతీయ పురస్కారాన్ని ఈ నెల 19వ తారీఖున సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించడం జరుగుతున్నదని ప్రజలు కళాకారులు కళాభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరారు. ఎన్ని కష్టాలొచ్చినా పాటని విడువిడువని పాటగాడు అరుణోదయ నాగన్న అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి గంట నాగయ్య, తెలంగాణ సాంస్కృతిక సారథిసూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి గంటా బిక్షపతి, పిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షులు గడ్డం శ్యామ్, ఐఎఫ్‌టియు జిల్లా సహాయ కార్యదర్శి దేశోజు మధు, పివైఎల్ జిల్లా ఉపాధ్యక్షులు మున్నా అశోక్, గడ్డం శ్రీను, గంట కార్తీక్, పులుసు రవి, గడ్డం యాదగిరి, తొట్ల రమేష్, వినయ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన మాజీ ఎమ్మెల్యే



తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని తూర్పు బజారు శివాలయం పూజారి పాలకుర్తి వెంకటేశ్వర్రావ్ మరణించగా వార్త తెలుసుకున్న మాజీ శాసన సభ్యులు గాదరి కిశోర్ కుమార్ 10.000 రూపాయల ఆర్థిక సహాయం పంపినందుకు మాజీ ఎంపీపీ టిఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య బాధిత కుటుంబానికి అందించడం జరిగింది. ఈ కార్యక్రమములో జిల్లా నాయకులు గుండాగాని రాములు గౌడ్, పట్టణ అధ్యక్షులు గోపగాని శ్రీనివాస్, టిఆర్ఎస్వి నియోజక వర్గం అధ్యక్షులు గునిగంటి సంతోష్, తడకమళ్ల రవి కుమార్ బొంకూరి మల్లేష్. గొపగాని వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# వెయిట్ లిఫ్టు చాంపియన్ కందుల తేజస్వినీ అభినందించిన కలెక్టర్, అదనపు కలెక్టర్లు

*(మొదటిపేజీ తరువాయి)*

అండర్-19 వెయిట్ లిఫ్టింగ్ 120 కేజిల విభాగంలో మొదటి స్థానంలో నిలిచి రికార్డు సృష్టించిన తేజస్విని ఇంకా జాతీయ స్థాయిలో రాణించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో మోతిలాల్ కోచ్ రఘు, వెంకటరమణా గౌడ్, అభి, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సూపర్ బజార్ అధ్యక్షురాలుగా తోట సులోచన



తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : తుంగతుర్తి మండల ఆదర్శ మహిళా సూపర్ బజార్ నూతన కమిటీని సోమవారం జిల్లా అధికారుల సమక్షంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఆర్యవైశ్య ముద్దుబిడ్డ తోట సులోచన, ఉపాధ్యక్షులుగా నాగమ్మ తోపాటు కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షురాలు మాట్లాడుతూ సూపర్ బజార్లో నూతన సభ్యత నమోదుతోపాటు, అభివృద్ధిలో పాలు పంచుకొనుటకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్ బజార్ సంఘ సభ్యులు కొండ సరిత, తాటి విజయమ్మ ఓరుగంటి సుశీల, సంకినేని స్వరూప అంబటి రామ తార, అంబటి బిక్షం, అంబటి రాములు శ్రీను, అంబటి గీత, గట్టు హేమలత తదితరులు పాల్గొన్నారు.

# 36వ అంతర్జాతీయ మాస్టర్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ పోటీలో వెండి పతకం సాధించిన అంబోజు అనిల్ కుమార్




యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : మలేషియా కౌలానాపూర్ ఏం ఎస్ ఎన్ స్టేడియంలో జరిగే 36వ మలేషియా మాస్టర్ ఛాంపియన్షిప్ అథ్లెటిక్స్-2024 పోటీలలో ఇండియా టీం తరపున భువనగిరి వాసి హెడ్ కానిస్టేబుల్ అంబోజు అనిల్ కుమార్ టీమిండియా తరపున పాల్గొనడం జరిగినది. ఈ పోటీలో4బి400 మీటర్ల రిలే పరుగులో వెండి పతకం సాధించి పెట్టాడు. ఈ సందర్భంగా అంబోజు అనిల్ కుమార్‌ను నేషనల్ మాస్టర్ అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షులు సురేష్ కుమార్ శర్మ, సెక్రటరీ రాంపాల్ శర్మ అభినందించడం జరిగింది.

# కనకదుర్గ అమ్మవారిని దర్శించుకున్న గుట్ట మున్సిపల్ చైర్‌పర్సన్ కుటుంబ సభ్యులు

యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : శ్రీ దుర్గా శరన్నవరాత్రుల్లో భాగంగా అమ్మవారి దీక్షలో ఉండి సోమవారం అమ్మవారి శరన్నవరాత్రుల అనంతరం నిమజ్జనం తర్వాత శ్రీ విజయవాడ కనకదుర్గ అమ్మవారి దర్శనించుకున్న యాదాద్రి మున్సిపల్ చైర్‌పర్సన్ ఎరుకల సుధా హేమేందర్ గౌడ్ కుటుంబ సభ్యులు అమ్మవారి దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.



# నడిగూడెంలో పిడుగు పడి మహిళ మృతి



నడిగూడేం, మెజర్న్యూస్ : మండల కేంద్రంలోని గట్టు మైసమ్మ తల్లి విగ్రహం వద్ద పిడుగు పడి మహిళ మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం బృదావనపురం కు చెందిన మహిళ మామిడి రమణ పొలం పనులు చేస్తుండగా వర్షం వస్తుండంతో చెట్టు కింద నిలుచుంది.కాగా పిడుగు పాటు కు గురై మృతి చెందింది.దీంతో గ్రామం లో విషాద ఛాయలు అలుము కున్నాయి.నిరుపేద కుటుంబానికి చెందిన రమణ కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు.

# నూతన ఉపాధ్యాయులకు అభినందన సత్కారం



మోత్కూర్, మేజర్న్యూస్ : ఇటీవల జరిగిన 2024 డీఎస్సీ పరీక్షలో మోత్కూర్ కు చెందిన అన్నెపు క్రాంతి, ఎన్నారం ఉమేష్ చంద్ర, చిప్పలపల్లి శోభారాణి లను టిఎస్ యుటిఎఫ్ మోత్కూర్ మండల శాఖ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సంఘం మండల ప్రధాన కార్యదర్శి అన్నారం సత్తయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని అంకిత భావం, వృత్తి నిబద్దతతో పనిచేస్తూ ప్రభుత్వ పాఠశాల విద్యను బలోపేతం చేసేందుకు తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని నూతన ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దునుక సోమేశ్వర్, సుబ్రహ్మణ్య శర్మ, దర్శనం వెంకన్న, తౌర్ర ఉప్పలయ్య దడిపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత

### మాజీ చైర్మన్ కాశగోని వరలక్ష్మి యాదయ్య దంపతులు



చింతపల్లి, మేజర్న్యూస్ : ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత ఉంటుం దని గోడకొండ్ల వేణుగోపాల స్వామి గుడి మాజీ చైర్మన్ కాశగోని వరలక్ష్మి యాద య్య దంపతులు అన్నారు. గోడకండ్ల రచ్చబండ దగ్గర కమిటీ ఆహ్వానం మేరకు దుర్గామాతకు పూజ కార్యక్రమం నిర్వహించారు. కమిటీ సభ్యులు యాదయ్య కుటుంబ సభ్యులను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. నిర్వహణ కమిటీ సభ్యులు, పూజారి నాగభట్ల పవన్ కుమార్ శర్మ తదితరులు ఉన్నారు.

# ధమ్మ విజయం వేడుకలలో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి





నాగార్జునసాగర్, అక్టోబర్ 14, సూర్య న్యూస్ : సమాజం రుగ్మతలకు బుద్ధుని బోధనలు ఒకటే శరణ్యమని తెలంగాణ రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. బుద్ధ వనంలో ధమ్మ విజయం వేడుకలలో భాగంగా ముందుగా బుద్ధ చరిత వనములోని బుద్ధుని పాదాల వద్ద పుష్పాంజలి ఘటిం చారు. అనంతరం నాగార్జునసాగర్‌లో తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ నిర్మించిన బుద్ధవనం సామ్రాట్ అశోక చక్రవర్తి బౌద్ధ ధమ్మాని స్వీకరించిన రోజు, డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ బౌద్ధ ధమ్మ దీక్ష తీసుకున్న రోజు అయిన అక్టోబర్ 14 సోమవారం నిర్వహించిన ధమ్మ విజయం వేడుకలలో ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ స్వార్థం మితిమీరి అత్యాశ తారా స్థాయికి చేరి అతలాకుతులమైన ప్రస్తుత సమాజంలో బుద్ధుని పంచశీల పాటిస్తే యుద్ధాలకు తావే లేదన్నారు. అనంతరం శాసనమండలి సభ్యులు మంకెన కోటిరెడ్డి మాట్లాడుతూ ఇక్ష్వాకుల కాలంలో నాగార్జున కొండలో విలసిల్లిన బౌద్ధాన్ని ప్రస్తావిస్తూ బుద్ధ వనం రాబోయే రోజులలో అంతర్జాతీయ బౌద్ధ పర్యాటక కేంద్రంగా మారనుందన్నారు. తెలంగాణ రాష్ట్ర పర్యాటక సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ అన్ని హంగులతో సిద్ధమైన బుద్ధవనం రాష్ట్ర ముఖ్యమంత్రి చొరవతో ఆసియాలోనే అరుదైన బౌద్ధ వారసత్వ థీమ్ పార్కుగా గుర్తింపు పొందనున్నట్లుగా తెలిపారు. మోక్షానందా బుద్ధ విహార అధ్యక్షులు ధర్మ రక్షిత బౌద్ధ దమ్మ విజయాల గురించి వివరించగా, లతా రాజా ఫౌండేషన్ సలహాదారులు పిఎస్ఎన్ మూర్తి మాట్లాడు తూ డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ దమ్మ దీక్ష తీసుకున్న నేపథ్యం గురించి వివరిం చారు. అటుపిమ్మట మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ మాట్లాడుతూ రాబోయే రోజులలో బుద్ధ వనం ప్రత్యేక పర్యాటక స్థావరం అవుతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్, బుద్ధ వనం ప్రత్యేక అధికారి ఎన్.ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ ధమ్మ విజయం, ధమ్మ దీక్షోత్సవాలు పర్యాటక ప్రాధాన్యత కలిగి ఈ తరానికి బౌద్ధం పట్ల అవగాహన కల్పించడానికి తోడ్పడతాయన్నారు. బుద్ధవనంలోని ధమ్మ విజయం వేడుకలలో ఒగ్గు నృత్య కళా కారుల సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్ర మంలో బుద్ధవనం అధికారులు సుధన్ రెడ్డి, ఈమని శివనాగిరెడ్డి, సూర్య ప్రకాష్ రావు, శ్యామ్ సుందర్ రావు, మహేంద్ర హిల్స్‌లోని మహాబోధి బుద్ధ విహార, మైసూర్ బైలా కుప్పేలోని మహా బోధి విహార నుండి బద్ధ భిక్షువులు, హైదరాబాద్ కేంద్రీయ విశ్వ విద్యాలయం, ఇంగ్లీష్ మరియు ఫారెన్ లాంగ్వేజెస్ యూనివర్సిటీ, ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (కంది) 60 మంది దక్షిణ దేశాల విద్యా ర్థులు, బుద్దిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ జోలికొస్తే సీఎం మార్పు ఖాయం

### చెన్నయ్య



నల్గొండ టౌన్, మేజర్న్యూస్ : ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణ జోలికి వచ్చి ఎస్సీలను వర్గీకరించాలని చూస్తే రాష్ట్రంలో ముఖ్యమంత్రి మార్పు ఖాయమని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి చైర్మన్ జి. చెన్నయ్య, కో చైర్మన్ బాలకిషన్ హెచ్చరించారు. ఎస్సీ వర్గీకరణ కాంగ్రెస్ పాలసీనా లేక రేవంత్ రెడ్డి ఎజెండానా చెప్పాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ పోరాట సమితి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన బస్సు యాత్ర సోమవారం జిల్లా కేంద్రానికి చేరుకున్న ఈ సందర్భంగా ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి జిల్లా చైర్మన్ లకుమాల మధుబాబు ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికి కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా జిల్లా కేంద్రంలోని భాస్కర్ టాకీస్ కూడలిలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నల్లగొండ పట్టణంలో కళాకారులతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం టీఎన్జీవోఎస్ భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో చెన్నయ్య మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దళితులపై ప్రేమ ఉంటే 15 శాతం ఉన్న రిజర్వేషన్లను 30 శాతానికి పెంచాలని,2014 నుండి ఎస్సీ కులగల చేపట్టాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ విషయంలో దేశంలో ఏరాష్ట్రంలో లేనివిదంగా అత్యుత్సాహం చూపిస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని అంశాలను, 2011 జనాభ లెక్కల ఆదారంగా పరిగనిస్థామనటం సరికాదని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 10 సంవత్సరాలు అయినప్పటికి దళితుల స్థితిగతుల అద్యాయ నానికి ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ జనాబా లెక్కలు తీసుకుంటా మని ముఖ్యమంత్రి చెప్పడాన్ని ఎస్సీ వరీకరణ వ్యతిరేక పోరాట సమితి తీవ్రంగా ఖండిస్తుందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన 2014 తరువాత ఉన్న అధికారిక జనాబా లెక్కల ఆదారంగా దళితుల స్థితిగతులపై అధ్యయనం చేసి వెనుకబడ్డ కుటుంబాలకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.విద్య, ఉద్యోగ, సంక్షేమ పదకాలైన మూడెకరాల భూమి, దళిత బందు, ఎస్సీ కార్పొరేషన్ రుణాలు మొదలైన వాటిలో ఎవరు ఎక్కువ లబ్ధి పొందారో లెక్కలు తీసి ఇప్పటి వరకు ఎలాంటి లబ్ధి పొందని వెనుకబడిన కుటుంబాలకు ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ ద్వారా అభివృద్ధి పదం లోకి తీసుకు రావాలని, వర్గీకరణ సాకుతో దళితులను చీల్చి రిజర్వేషన్లను విచ్చినం చేసే కుట్రలను చేయవద్దని చెన్నయ్య సూచించారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 నెలలు గడుస్తున్నా ఎస్సి డిక్లరేషన్ ఎందుకు అమలు చేయలేకపోయారు. ఎస్సీ బ్యాక్ లాగ్ ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ ఎందుకు ఇవ్వలేకపోయారో చెప్పాలని ప్రశ్నించారు. ఎస్సీ వర్గీకరణ అంశాన్ని సాకుగా చూపి మొత్తం ఉద్యోగాల భర్తీనే నిలిపివేసే ఆలోచన తో సీఎం ఉన్నారని ఆరోపించారు.అంటరాని తనం సామాజిక వివక్షత పునాదిగా భారత రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లను ఆర్థిక పరమైన తేడాలు చూపుతూ ఎస్సీలను వర్గీకరణ చేస్తామనటం రాజ్యాంగ స్ఫూర్తికి, ఆర్టికల్ 341 విరుద్ధమని పునరుద్ఘాటించారు. ఎస్సీ వర్గీకరణ తెలంగాణలో అవసరమే లేదని, తెలంగాణలో ఎక్కువ లబ్ధి పొందింది మాదిగ లేనని తెలిపారు.మాల మంత్రి లేని ఉత్తం కుమార్ రెడ్డి నేతృత్వంలోని మంత్రుల ఉప సంఘాన్ని వెంటనే రద్దు చేయాలని, కాంగ్రెస్ పార్టీ విధాన మైన కులగణనను వెంటనే జరిపించి 22 శాతం గా ఉన్న ఎస్సీల జనాభా కనుగుణంగా రిజర్వేషన్లను వెంటనే పెంచాలని డిమాండ్ చేశారు.గత 30 ఏళ్లుగా మాలలు పూర్తిగా అన్యాయానికి గురయ్యారని ఆవేదన చెందారు. గత ఎన్నికల్లో రేవంత్ రెడ్డిని సీఎం చేయాలని మాలలు అహర్నిశలు పనిచేశారని గుర్తు చేశారు. ఎన్నికల్లో బిజెపి గెలుపు కోసం పనిచేసిన మందకృష్ణ మాటలు విని మాలలకు అన్యాయం చేయాలని చూస్తే సీఎం పై తిరుగుబాటు చేస్తామని హెచ్చరించారు. వర్గీకరణ పై ముఖ్యమంత్రి తీసుకుం టున్న చర్యలను బేషరతుగా వెనకకు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తాళ్లపల్లి రవి, చెరుకు రాంచందర్, మేక వెంకన్న, బూర్గుల వెంకటేశ్వర్లు, గోపాజు రమేష్, మంచాల లింగస్వామి, జి.శ్రీను, నల్లాల కనక రాజు, కరణం కిషన్, తల్లమాల హస్సేన్, జిల్ల కో కన్వీనర్లు చింతపల్లి బాలకృష్ణ, గోలి సైదులు, అద్దంకి రవి, ఉద్యోగ, మహిళా నాయకులు పాల్గొన్నారు.

# వినియోగదారులకు నాణ్యతా ప్రమాణాలు ముఖ్యమే

### – కొడారి వెంకటేష్



భువనగిరి, మేజర్‌న్యూస్ : ఏదైనా వస్తువు కొనాలంటే దాని యొక్క నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా వినియోగదారుడు గమనించాలని వినియోగదారుల సంఘం జిల్లా అధ్యక్షులు కొడారి వెంకటేష్ కోరారు. సోమవారం "ప్రపంచ నాణ్యతా ప్రమాణాల దినోత్సవం" సందర్భంగా ఆయన వినియోగదారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ మన దేశంలో ఐ.ఎస్.ఐ మార్క్, బి.ఐ.ఎస్ మార్క్, ఆగ్ మార్క్, ఎఫ్‌పిఓ మార్క్ లాంటి ప్రభుత్వ సంస్థల పర్యవేక్షణలో వస్తువుల తయారీ మరియు నాణ్యతా ప్రమాణాలను ఆయన అన్నారు. ప్రతి వస్తువు యొక్క బాక్స్‌లపై పై మార్కు లను చూసి కొనుగోలు చేయాలన్నారు. ప్రతి వినియోగదారుడు ఖర్చు పెట్టిన "డబ్బుకు తగిన నాణ్యమైన వస్తువులు పొందటం అనేది వినియోగదారుల హక్కు" అని ఆయన అన్నారు. అంతర్జాతీయ స్థాయిలో నాణ్యతా ప్రమాణాల దినోత్సవం ను 1946 అక్టోబర్ 14 న ప్రారంభమై ప్రతి ఏటా జరుపుకుంటున్నామని ఆయన గుర్తు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఎక్కడ చూసినా మార్కెట్‌లో కల్తీ, నకిలీ వస్తువుల తయారీ, రవాణా, అమ్మకాలు పెరిగిపోయాయని, దీంతో అమాయక వినియోగదారులు ఆర్థికంగా, ఆరోగ్యపరంగా నష్టపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టాలు (1986, 2018) ఉన్నప్పటికీ, చాలా మందికి ఈ చట్టాలపై అవగాహన లేదని, ఒకవేళ వున్నా మనకు ఎందుకులే అని మౌనంగా ఉండిపోతున్నారని ఆయన అన్నారు. కొంతమంది వినియోగదారులు యూట్యూబ్‌ల్లో వచ్చే వీడియోలు ఆధారంగా అమెజాన్, ఫ్లిప్ కార్డ్ లాంటి ఆన్లైన్ సంస్థల ద్వారా ఆరోగ్యానికి సంబంధించిన మందులు, ఇతర సౌందర్య సాధనలను కొనుగోలు చేస్తున్నారని ఆయన తెలిపారు. వీటిలో ఎంత వరకు నాణ్యతా ప్రమాణాలు ఉన్నాయో చెప్పలేమని, అందుకే నిపుణుల సలహాలు లేకుండా మందులు కొనకూడదని ఆయన సూచించారు. అదే విధంగా చర్మ సౌందర్య సాధానాల విషయంలో కూడా వినియోగదారులు చాలా జాగ్రత్తగా ఉండాలని ఆయన అన్నారు. ప్రభుత్వం, వస్తువుల నాణ్యతా ప్రమాణాల పై ప్రజలకు మరింత అవగాహన కల్పించాలని, నకిలీ వస్తువులు అమ్మే వారిపై గట్టి నిఘా ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. వినియోగదారుల హక్కులను, పాలకులు చిత్తశుద్ధితో కాపాడాలని ఆయన కోరారు.

# పల్లెల నుండి పట్నం బాట పట్టిన వాహనదారులు

### వాహనదారులకు పలు సూచనలు చేస్తున్న యాదాద్రి ట్రాఫిక్ పోలీస్

యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : దసరా పండగనంతరం పల్లెల నుండి పట్నం బాట పట్టిన వాహనదారులు. ఈ క్రమంలో యాదాద్రి ట్రాఫిక్ పోలీస్ వాహనదారులకు కారు ప్రయాణదారులకు సీట్ బెల్ట్ యొక్క ప్రాముఖ్యత తెలియపరుస్తూ, సీటు బెల్టు పెట్టుకోవాలని వాహనదారులకు విజ్ఞప్తి చేస్తూ, అదేవిధంగా టూ వీలర్ వాహనదారులకు హెల్మెట్ పెట్టుకోవాలని, వరంగల్ హైవేపై వాహనాల రద్దీ ఎక్కువగా ఉండటం కారణాన టూ వీలర్స్ వాహనదారులకు ప్రత్యేకంగా రోడ్డుకు ఎడమవైపు ప్రయాణం చేయాలని, వాహనాల వేగం తగ్గించి నడపాలని విజ్ఞప్తి చేస్తున్నారు. నిన్న ఒక్కరోజే రాయగిరి మీదుగా సుమారు 40 వేల వాహనాలు హైదరాబాద్ బాట పట్టి నాయనీ, 60000 నుండి 70 వేల వరకు వాహనాలు నగరబాట పట్టినయని తెలిపినారు. వరంగల్ హైవే మీద ఎటువంటి ప్రమాదాలు జరగకుండా యాదాద్రి ట్రాఫిక్ పోలీస్ ఉదయం నుండి రాత్రి వరకు పెట్రోలింగ్ చేస్తూ ఇప్పటివరకు ఎటువంటి ప్రమాదాలు జరగకుండా ట్రాఫిక్‌ని కంట్రోల్ చేస్తున్నారని తెలిపినారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ కృష్ణ, ఆర్ఎస్ఐ గంటా రాజు, బిక్షపతి, అనిలు, శ్రీకాంత్‌తోపాటు ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.



# శివాలయంలో ఉత్సవ సేవ



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రంలో సోమవారం వేకువ జామున సుప్రభాతంతో మొదలై నిత్యారాధనలతోపాటు ప్రత్యేక అర్చనలు చేపట్టారు. ఆర్జిత సేవ రాత్రి ప్రతిష్ట మూర్తులకు ఆరాధన సహస్రనామార్చన నిర్వహించారు. అనుబంధంగా కొనసాగుతున్న మందిరంలో రామలింగేశ్వరుని కొలుస్తూ అభిషేకం అర్చనలు, రుద్రహోమం నిర్వహించారు. పాతగుట్ట ఆలయంలో లక్ష్మీ నరసింహ స్వామిని ఆరాధిస్తూ నిత్య ఆరాధనతో పాటు కళ్యాణోత్సవ పర్వాలు నిర్వహించారు. రాత్రి ఏడు గంటల 30 నిమిషాలకు అర్చన రాత్రి ఎనిమిది గంటల పదిహేను నిమిషాలకు దర్శనాలు ప్రారంభం 9 గంటలకు ఆగింపు అనగా నివేదన తదుపరి ద్వారబంధన.

# బాల్యమిత్రుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : తమతో కలిసి చదువుకున్న తమ బాల్యమిత్రుడు అనారోగ్యంతో మరణించడంతో వారి కుటుంబానికి బాల్యమిత్రులు అండగా నిలిచారు. మండల పరిధిలోని దోసపహాడ్ గ్రామానికి చెందిన సద్దల తిరుపతి ఇటీవల అనారోగ్యంతో మరణించగా తనతో అన్నారం పాఠశాలలో కలిసి పదవ తరగతి చదువుకున్న 1995-96 బ్యాచ్ మిత్రులు వారి కుటుంబానికి ఆర్థిక సహాయంగా రూ.36 వేలు, 50 కేజీల బియ్యం సోమవారం అందించారు. ఈ కార్యక్రమంలో బాల్యమిత్రులు వెంకన్న, నాగయ్య, నగేష్, కృష్ణ, ఉపేందర్ రెడ్డి, జానకిరాములు, ప్రభాకర్, ఉపేంద్ర, మంగమ్మ, శిరీష, వసంత, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# కంఠ మహేశ్వర స్వామి దేవాలయ నిర్మాణానికి విరాళాల వెల్లువలు

మర్రిగూడ, మేజర్‌న్యూస్ : మండలంలోని యరగండ్లపల్లి గ్రామానికి చెందిన గౌడ కులస్తుల ఆరాధ్య దైవమైన కంఠ మహేశ్వరస్వామి దేవాలయ నిర్మాణానికి అదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ మండలాధ్యక్షుడు రాందాస్ శ్రీనివాస్ 10000, శ్రీ వెంకటేశ్వర ఎలక్ట్రికల్ వర్క్స్ కంపెనీ భాగస్వామ్యులు పులి మామిడి నర్సిరెడ్డి, ఏడుదొడ్ల కృష్ణ రెడ్డి ఇద్దరు కలిసి 55000 రూపాయలు ఆలయ నిర్మాణ కమిటీకి సోమవారం వారు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మాడం శాంతమ్మ వెంకటయ్య, మాల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ జమ్ముల వెంకటేష్ గౌడ్, తదితర గౌడ సంఘం నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# మారక ద్రవ్యాలను నివారించాలి

### ఎస్ఐ మహమ్మద్ తక్యూద్దీన్



తుర్కపల్లి, మేజర్‌న్యూస్ : మారకద్రవ్యాలను నివారించి యువతను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని స్థానిక ఎస్ఐ మహమ్మద్ తక్కుయాద్దీన్ సూచించారు. సోమవారం మండలంలోని దత్తాయపల్లి గ్రామ చౌరస్తాలో యువకులకు గంజాయి పై అవగాహన సదస్సును ఎస్ఐ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో యువత తన అమూల్యమైన భవిష్యత్తులను గంజాయి తాగి కోల్పోతున్నారని అన్నారు. ఈ విషయంలో పిల్లల తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలని అన్నారు. తమ పిల్లల భవిష్యత్తు తల్లిదండ్రుల చేతుల్లోనే ఉందని అన్నారు. ఏదైనా అవసరమైతే తనకు తెలియజేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు పాల్గొన్నారు.

# అఖిలపక్ష నాయకుల ధర్నాతో దిగివచ్చిన ఎంఎస్ఎన్ కంపెనీ యాజమాన్యం



బీబీనగర్, మేజర్‌న్యూస్ : మండలకేంద్రంలోని ఎంఎస్ఎన్ కెమికల్ కంపెనీ వలన వదిలే రసాయన కాలుష్యం, రసాయన వ్యర్థాల కారణంగా గ్రామంలోని చిన్న పిల్లలకు, పెద్దలకు, మూగజీవాలకు అనేక రకాల అనారోగ్య సమస్యలు వస్తున్నాయని కంపెనీనీ వెంటనే మూసివేయ్యాలని అఖిలపక్ష నాయకులు గ్రామ ప్రజలతో కలిసి కంపెనీ ముందు రెండు రోజుల పాటు ధర్నా నిర్వహించారు. సోమవారం ఉదయం నుండి అఖిలపక్ష నాయకులు, ప్రజలు కంపెనీ గేట్ ముందు టెంటు వేసి, మాస్కులు ధరించి పెద్ద ఎత్తున నిరసన, ధర్నా నిర్వహించడంతో కంపెనీ యాజమాన్యం స్పందించి ప్రభుత్వ నిబంధనల ప్రకారం కంపెనీనీ నడుపుతామని జల కాలుష్యాన్ని నియంత్రణకు చర్యలు చేపడతామని, ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా కంపెనీ యాజమాన్యం పూర్తి బాధ్యత తీసుకుంటుందని హామీ ఇచ్చారు. వాయువు, జల కాలుష్యం జరిగితే సమాచారం ఇచ్చిన వెంటనే నియత్రణకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అంతే కాకుండ నెల గడువు ఇస్తే కాలుష్యకారక 3మ దృస్త యూనిట్లను తరలిస్తామని తెలిపారు. ఈసందర్భంగా అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ కంపెనీ అడిగిన నెల గడువుకు అందరం సహకరించాలని నెల తర్వాత కూడా నిబంధనలకు విరుద్ధంగా కంపెనీ నడుపుతే ప్రజల ప్రాణాలతో చలగాటం ఆడుతున్న ఎంఎస్ఎన్ కంపెనీ పూర్తిగా మూసివేసే వరకు ప్రజలతో మమేకమై భారీ ఎత్తున ధర్నా కార్యక్రమం చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పంజాల రామాంజనేయులు గౌడ్, గోలి పింగల్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ గోలి నరేందర్ రెడ్డి, ఆర్యవైశ్య మహాసహ జిల్లా అధ్యక్షులు మల్లగారి శ్రీనివాస్, నాయకులు పంజాల పెంటయ్య గౌడ్, పంజాల సురేష్ గౌడ్, పంజాల శ్రీనివాస్ గౌడ్, బెండె ప్రవీన్, పొట్ట నవీన్‌కుమార్, సామల వేణు, ఉప్పలాంచి శ్రీకాంత్, పొట్ట శరత్, పొట్ట వెంకటేష్, భరత్, శివకుమార్, భాస్కర్, ముకేష్, నర్సింగ్, పొట్ట వినోద్, మణి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బోనాలు

నడిగూడెం, మేజర్‌న్యూస్ : మండలం నారాయణపురం గ్రామానికి చెందిన ముదిరాజ్ కులస్తులు తమ కులవేల్పు పెద్దమ్మ తల్లి అమ్మ వారికి మూడో వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం బోనాలు ఎత్తారు. ప్రతి ఇంటి నుండి బోనాలు తెచ్చి అమ్మవారి వద్ద ప్రత్యేక పూజలు చేసి మెక్కులు చెల్లించున్నారు. బోనాల ఊరేగింపుతో గ్రామంలో సందడి నెలకొన్నది. గ్రామంలో ప్రజలు సుభిక్షంగా ఉండాలని బోనాల పండుగ నిర్వహించినట్లు పలువురు ముదిరాజుల పేర్కొన్నారు.

# గడ్డిపల్లిలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు

### అభివృద్ధిలో తనదైన మార్క్


పాకాల పరమేష్, మాజీ ఎంపిటిసి


బల్సూరి సందీప్, మాజీ ఎంపీటీసీ

గరిడేపల్లి, మేజర్‌న్యూస్ : గడ్డిపల్లిలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు చేయించిన అభివృద్ధి ప్రదాత భారీ నీటి పారుదల సివిల్ సప్లై శాఖ మాత్యులకు ఉత్తమ కుమార్ రెడ్డికి గరిడేపల్లి కాంగ్రెస్ పార్టీ తరపున మాజీ ఎంపీటీసీలు బాల్ తూరి సందీప్ పాకాల పరమేష్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ వారు మాట్లాడుతూ నియోజక వర్గంలో 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మించడం భవిష్యత్తు తరాలకు బాటలు వేయాలని వారి నిర్ణయం మహోన్నతం. ముందుగానే ఎంచుకొని నియోజకవర్గం లో ఏ ప్రాంతానికి ఏం చేయాలి. అభివృద్ధి పథకాలతో పరుగులు పెట్టిస్తున్న అభివృద్ధి ప్రధాతకు ధన్యవాదాలు తెలుపుతున్నట్లు తెలిపారు.

### సూదగాని ఫౌండేషన్ ఆధ్వర్యంలో

# బియ్యం పంపిణీ

### - మంత్రి రాజు



మోటకొండూర్, మేజర్‌న్యూస్ : మూటకొండూర్ మండలం, కాటేపల్లి గ్రామంలో శనిగరం బాలయ్య ఇటీవల మృతిచెందడం జరిగింది. ఆయన మృతిపట్ల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియచేసిన బి.ఆర్.ఎస్ రాష్ట్ర నాయకులు, సుదగాని ఫౌండేషన్ చైర్మన్ సుదగాని హరిశంకర్ గౌడ్ గారి సహకారంతో వారి కుటుంబ సభ్యులకు 50 కేజీల బియ్యాన్ని స్థానిక బి.ఆర్.ఎస్ నాయకులు అందించడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ మంత్రి రాజు మాట్లాడుతూ బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సూదగాని హరి శంకర్ గౌడ్, తన ఫౌండేషన్ ద్వారా నియోజకవర్గంలోని పలువురు పేదలకు తన వంతుగా హార్దిక సహాయం అందజేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మంత్రి రాజు, బి.ఆర్.ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు కానుగుంటి కొమరయ్య, కార్మికశాఖ అధ్యక్షులు కానుగుంటి సోమలు, యువజన విభాగం అధ్యక్షులు వడ్లకొండ సాయికిరణ్ గౌడ్, నాయకులు వల్లల రామచంద్రూ, మంత్రి దేవులు, గంధమల్ల ఎల్లయ్య, గంధమల్ల చంద్రయ్య, యువజన విభాగం నాయకులు గంధమల్ల నాగరాజు, గంధమల్ల మల్లేష్, మల్లెల కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐని సన్మానించిన జెల్లా పరమేష్ గౌడ్



రాజాపేట, మేజర్‌న్యూస్ : రాజాపేట ఎస్ఐ నాగుల ఉపేందర్ యాదవ్‌ని బేగంపేట గ్రామా చెందిన సామాజికవేత్త జెల్లా పరమేష్ గౌడ్ ఆధ్వర్యంలో దుర్గ భవాని యూత్ అసోసియేషన్ సభ్యులు సోమవారం ఎస్ఐ ఉపేందర్ యాదవ్‌ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ ప్రకాష్, సకినాల రాజు, జెల్లా ప్రణీత్, ప్రదీప్, నరేష్, ప్రహ్లాద్, తోట శివ, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# వాసవి, వనితా క్లబ్బుల గవర్నర్‌గా రాచకొండ విజయలక్ష్మీ



నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ : వాసవి, వనితా క్లబ్బుల గవర్నర్‌గా 2025 సంవత్సరానికి నేరేడుచర్లకు చెందిన రాచకొండ విజయలక్ష్మి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు సోమవారం తెలిపారు. వాసవి క్లబ్ అంతర్జాతీయ ఎగ్జిక్యూటివ్ ఉపాధ్యక్షుడు ఇరుకుల్ల రామకృష్ణ, మాజీ గవర్నర్ వంగవీటి గురుమూర్తి ఎన్నికల అధికారులుగా వ్యవహరించారు. మట్టపల్లిలో నిర్వహించిన ఎన్నికలలో ఒక్క నామినేషన్ మాత్రమే దాఖలు కావడంతో ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు. ప్రస్తుతం వైస్ గవర్నర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న విజయలక్ష్మి గతంలో మొదటి నేరేడుచర్ల వనిత క్లబ్ అధ్యక్షురాలిగా పదవీ బాధ్యతలు నిర్వహించి అనంతరం జోన్ చైర్మన్‌గా రీజియన్ చైర్మన్‌గా ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్‌గా డిస్ట్రిక్ట్ క్యాబినెట్ కోశాధికారిగా వికాస తరంగిణి నేరేడు జిల్లా శాఖ అధ్యక్షురాలిగా, ఆర్యవైశ్య మహాసభ జిల్లా ఉపాధ్యక్షురాలుగా జిల్లా కార్యదర్శిగా పనిచేశారు. 2019 సంవత్సరంలో ఉత్తమ మహిళా వ్యాపారవేత్త అవార్డును అందుకున్నారు. వైశ్య గురురత్న అవార్డును గెలుచుకున్నారు. ఆమె ఇప్పటివరకు వాసవి, వనితా క్లబ్బులకు అందించిన సేవలను గుర్తించడంతో గవర్నర్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆమె ఈ సందర్భంగా మాట్లాడుతూ 2025 సంవత్సరంలో జిల్లా పరిధిలో అన్ని వర్గాల వారికి సేవలు అందిస్తు అంతర్జాతీయంగా జిల్లాకు గుర్తింపు వచ్చే విధంగా సేవా కార్యక్రమాలు చేపడతానని అన్నారు. ఆమె గవర్నర్‌గా ఎంపిక కావడం పట్ల స్థానిక ఆర్యవైశ్య సంఘం, వాసవి, వనితా క్లబ్బులు హర్షం వ్యక్తం చేశాయి.

# న్యూ అరబిందో డిగ్రీ కళాశాల నిరవధిక బంద్



నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ : ఫీజు రియంబర్స్మెంట్ సకాలంలో ప్రభుత్వం విడుదల చేయకపోవడంతో తెలంగాణలోని ప్రైవేటు డిగ్రీ కళాశాలలు సోమవారం నుంచి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని యూనివర్సిటీలలో టీపీడీపీఎంఎ ఆధ్వర్యంలో నిరవధిక బంద్‌కు పిలుపునిచ్చాయి. అందులో భాగంగా స్థానిక అరబిందో డిగ్రీ కళాశాలను బంద్ చేశారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ ప్రవీణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల నుంచి ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు ప్రభుత్వం చెల్లించకపోవడంతో దాదాపుగా ప్రత్యక్షంగా పరోక్షంగా 50 వేల ఎంప్లాయిస్ కుటుంబాలు ఉపాధి కోల్పోయి రోడ్డు మీదకు వచ్చే పరిస్థితి ఉందన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రైవేటు కళాశాలలు, విద్యార్థులు యాజమాన్యాలు కీలక భూమిక పోషించినట్లు తెలిపారు. తెచ్చుకున్న రాష్ట్రంలో కళాశాలలు మూతపడే పరిస్థితి రావడం దారుణమన్నారు. ప్రభుత్వం వెంటనే ఫీజు బకాయిలు చెల్లించే వరకు డిగ్రీ కళాశాలలు నిరవధిక బంద్‌ను విరమించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు సైదిరెడ్డి, వెంకటేశ్వర్లు, లింగారెడ్డి, ఆంజనేయులు, సతీష్, శ్రీధర్, శ్రీనివాస చారి, నాగ ప్రసాద్, నగేష్ పాల్గొన్నారు.

# వైద్య రత్న జాతీయ అవార్డు అందుకున్న డాక్టర్ రాజ్ కుమార్



భువనగిరి, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని ఆర్కే హాస్పిటల్ అధినేతకు వైద్య రత్న జాతీయ అవార్డు రావడం చాలా చాలా సంతోషంగా ఉందని అన్నారు పలువురు జర్నలిస్టులు కొనియాడినారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు మాట్లాడుతూ భువనగిరి పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యులు, ఆర్కె ఆసుపత్రి అధినేత డాక్టర్ రాజకుమార్ జాతీయ అవార్డు లభించడం సంతోషకరమని, రాబోయే రోజులలో మరిన్ని అవార్డులు అందుకోవాలని, పేదలకు తాను చేస్తున్న ఉచిత వైద్య శిబిరాలు ఇంకా విస్తరింప చేయాలని కోరారు. అనంతరం డాక్టర్ మాట్లాడుతూ వైద్య వృత్తి ఎంతో పవిత్ర మైన వృత్తి ఎంతో మంది పేదలకు వైద్యం అందిస్తున్నందుకు గర్వంగా ఉందన్నారు. పలు స్వచ్ఛంద కార్యక్రమాలు చేయడం నా అదృష్టంగా భావిస్తున్నాను అన్నారు వైద్య పరంగా అన్ని విధాలుగా వచ్చే పేషెంట్స్‌కు మెరుగైన చికిత్స అందించడం ద్వారా వారికి ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించడం జరుగుతుంది అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో అన్ని గ్రామంలో వైద్య శిబిరాలు ఆర్కే హాస్పిటల్ ద్వారా సేవలు అందిస్తున్నాం అన్నారు యాదాద్రి భువనగిరి జిల్లా జర్నలిస్టులు భువనగిరి శ్రీనివాస్, గడసందుల నాగరాజు, బుగ్గ శ్రీనివాస్, చరణ్ డాక్టర్ రాజ్ కుమార్‌ని ఘనంగా సన్మానించారు.

# దశదిన కర్మలో పాల్గొని నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే

మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని కొరటికల్ గ్రామానికి చెందిన మామిళ్ళ రవీందర్ రెడ్డి ఇటీవల అనారోగ్యతో మరణించారు. విషయం తెలుసుకున్న మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి సోమవారం మామిళ్ళ రవీందర్ రెడ్డి దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు పోలగోని సైదులు, గ్రామ శాఖ అధ్యక్షుడు అయితగొని శేఖర్, ఐతగొని విజయ్ కుమార్ గౌడ్, దోటి కరుణాకర్ , మాజీ ఉప సర్పంచ్ ఎల్లంకి యాదయ్య, మిర్యాల బీరప్ప, అయితగొని కనకయ్య, బేరి గురుపాదం, శీర్గమల నరసింహ, అయితగోని వెంకన్న, మాదిరెడ్డి రమేష్ రెడ్డి, శీర్గమల అంజయ్య, చెనగోని శేఖర్, అయితగొని మల్లేష్, బోడిశ వెంకన్న, ఎల్లంకి శ్రీశైలం, రొమ్ముల రవి, యాదయ్య. శిర్గముల యాదయ్య, శిర్గమల్ల హరిబాబు, అద్దంకి పాపయ్య, తదితరులు పాల్గొన్నారు.



# బాల్య స్నేహితుడి కుటుంబానికి మిత్రుల ఆర్థిక సహకారం

చండూర్, మేజర్‌న్యూస్ : ఇటీవల మృతి చెందిన చండూరు పట్టణ వాస్తవ్యులు చెరుపల్లి రాజు కుటుంబానికి బాల్య స్నేహితులు సోమవారం నాడు 31500 రూపాయల ఆర్థిక సహకారం అందించారు. ఈనెల 4న చండూరు పట్టణానికి చెందిన చెరుపల్లి రాజు గుండెపోటుతో ఆకస్మికంగా మరణించారు. పత్రికా విలేకరిగా, చండూరు గ్రంథాలయ నిర్వాహకుడిగా రాజు పలు సేవలందించారు. 1989-91 బ్యాచుకు చెందిన చండూర్ డాన్ బోస్కో కళాశాల స్నేహితులు తోచిన సహాయంగా 31500 రూపాయలు సోమవారం హైదరాబాదులో జరిగిన ద్వాదశదినకర్మ సందర్భంగా ఆయన సోదరుడు సదానందంకు అందించారు. రాజు స్నేహితులు డాక్టర్ సచ్చిదానంద, ఎస్.లింగారెడ్డి, గిరిధర్, పృధ్వీధర్, వెంకన్న తదితరులు మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. మృతుడికి భార్య,కుమారుడు ఉన్నారు.



# ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం





నకిరేకల్, మేజర్‌న్యూస్ : నకిరేకల్ పట్టణంలోని చీమలగడ్డ ప్రాంతంలో, నకిరేకల్ మండలం తాటికల్ గ్రామంలో కట్టంగూర్ మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం ప్రారంభించిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దాన్యం కొనుగోలు కేంద్రాలను త్వరగా ప్రారంభించి, త్వర త్వరగా కొనుగోలు చేయడం జరుగుతుంది అని, రైతులందరు మీ దాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తేవాలి. ప్రభుత్వం ధర ప్రకారం కొనుగోలు జరుగుతుంది అని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సన్న దాన్యాలను ప్రోత్సహిస్తుంది, సన్న దాన్యానికి ప్రభుత్వం 500 బోనస్ ఇస్తుంది అని రేషన్ కార్డుల లబ్ధిదారులకు సన్న బియ్యం ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. పిఏసిఎస్ సెంటర్, ఐకెపి సెంటర్‌ను నిత్యం మేము పర్యవేక్షణ చేసి వెంటనే కోనుగోలు చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ నాగులవంచ వెంకటేశ్వర్లు, స్థానిక కౌన్సిలర్లు, వ్యవసాయ శాఖ అధికారులు, రెవెన్యూ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచే పశువులకు గాలికుంటు టీకాలు

### పశు వైద్యాధికారి డాక్టర్ పి.ప్రసన్న

చింతపల్లి, మేజర్‌న్యూస్ : నేటి నుండి పశువులకు గాలికుంటు టీకాలు ఇవ్వబడతాయి అని మండల పశు వైద్యాధికారి డాక్టర్ పి.ప్రసన్న అన్నారు. పశు వైద్యాధికారి, సిబ్బంది షెడ్యూల్ ప్రకారం అన్ని గ్రామాలకు వచ్చి నెల రోజుల పాటు టీకాలు వేస్తారు. కావున పశుపోషకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, గాలికుంటు వ్యాధి రాకుండా తమ పశువులను కాపాడుకోవాలని డా. పి.ప్రసన్న రైతులకు సూచించారు.

## మానవ హక్కుల పరిరక్షణయే సాయిబాబాకు అసలైన నివాళి

కోదాడ, మేజర్‌న్యూస్ : దేశవ్యాప్తంగా మానవ హక్కుల పరిరక్షణకు ప్రజాస్వామిక వాదులు నడుంబించాలని అదే ప్రొఫెసర్ సాయిబాబాకు ఘన నివాళి అని పి డి ఎస్‌యు పూర్వ విద్యార్థినేతలు రాయపూడి చిన్ని, బంగారు నాగమణి, పందిరి నాగిరెడ్డిలు అన్నారు. సోమవారం స్థానిక ఎమ్ ఎస్ కళాశాలలో మానవ హక్కుల నేత ప్రొఫెసర్ సాయిబాబా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాయిబాబా మరణం ముమ్మాటికి రాజ్యం చేసిన హత్య అని పేర్కొన్నారు. రాజ్యాన్ని కూల్చేందుకు కుట్రపన్నారని అభియోగంతో సాయిబాబాను జైలు పంపినప్పటికీ ఆయన నిర్దోషి అని న్యాయస్థానం విడుదల చేసిందని అన్నారు. 10 సంవత్సరాలు అంగవైకల్యంతో ఉన్న ఆయనకు కనీస సౌకర్యాలు కల్పించకపోవడంతో అనారోగ్యం పాలయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రశ్నించిన ప్రతి పౌరుడిపై అర్బన్ నక్సలైట్ అనే ముద్ర వేసి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం జైలుకు పంపించడం పరిపాటయింది అన్నారు.. పీడిత ప్రజల హక్కులకు భంగం కలిగినప్పుడు స్పందించిన మానవతావాది సాయిబాబా అని కొనియాడారు. జైలు జీవితం గడిపినప్పుడు అనారోగ్యంతో ఉన్న సాయిబాబాకు చికిత్స కూడా కరువైందని అందుకే విడుదలైన 10 నెలలకే కన్నుమూశారని ఆవేదన వ్యక్తం చేశారు. పౌర హక్కులకు భంగం కలుగుతున్న నేటి పరిస్థితిలో వామపక్ష ప్రజాస్వామ్యవాదులు ఐక్యమై ఉద్యమించాల్సిన అవసరం ఉందని గిఫ్ట్ చేశారు. ఈ సమావేశంలో రామ నరసయ్య, మస్తాన్, కోటయ్య, హరికిషన్ రావు, బడుగుల సైదులు, ఉదయగిరి, వి నరసింహారావు, రాయపూడి వెంకటనారాయణ తో పాటు పలువురు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

### ఘనంగా కాంగ్రెస్ జిల్లా నాయకులు

## పూస బాలకిషన్ జన్మదిన వేడుకలు

### ముఖ్యఅతిథిగా విచ్చేసిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

రామన్నపేట, మేజర్‌న్యూస్ : మండలంలోని ఇంద్రపాల్ నగరం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పూస బాలకిషన్ 50 వ జన్మదినం సందర్భంగా రామన్నపేట పట్టణంలోని మల్లిఖార్జున్ పంక్షన్ హాలో నిర్వహించిన వేడుకకు, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ముఖ్య అతిథిగా విచ్చేసికేకు కట్ చేసి, పూస బాలకిషన్ పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ పూస బాలకిషన్ ప్రజలకోసం నిరంతరం కృషి చేసే నాయకుడని ఇలాంటి పూట్టీన రోజు ఎన్నో మరెన్నో జరుపుకోవాలని, ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సిరిగి రెడ్డి మాల్లారెడ్డి, నిర్మల్ డైరీ డైరెక్టర్ గంగుల కృష్ణారెడ్డి, మాజీ ఎంపిపి పూస బాలమణీ నర్సింహా, కాంగ్రెస్ జిల్లా నాయకులు గంగుల వేంకట్ రాజిరెడ్డి,జినుకల ప్రభాకర్, సింగిల్ విండో చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేక అశోక్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు గోదాసు పృథ్వీరాజ్, గుత్తా నర్సింహ్మారెడ్డి, ఎండి రెహన్,మాదూరిజ్యోతి,బోక్క పురుషోత్తం రెడ్డి,కక్కిరేణీ విజయ్ కుమార్, ఎండి అక్రమ్,రామిని రమేష్, పోకల దేవదాస్,పిట్టా రాంరెడ్డి, గురుజాల అంజిరెడ్డి,ఎండి జమీరుద్దీన్, పెద్ద బోయిన వెంకటేశం,కీస కీరణ్, కోట సుధాకర్, గొలుసుల ప్రసాద్, కొమ్ము శేఖర్, గురుకుశివ తదితరులు పాల్గొన్నారు.

### నేడు రామన్నపేటలో అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ అడ్డుకొనడం కోసం

## అఖిలపక్ష సదస్సు

### సిరిగి రెడ్డి మాల్లారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు

రామన్నపేట, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని రైల్వే స్టేషన్‌కు అనుకొని ఆదాని ఏర్పాటు చేయతలపెట్టిన అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీని అడ్డుకోవడం కోసం నేడు ఉదయం 10 గంటలకు మండల కేంద్రంలోని రహదారి బంగ్ల వద్ద నిర్వహించే అఖిలపక్ష సదస్సును జయప్రదం చేయడానికి అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సిరిగి రెడ్డి మాల్లారెడ్డి సోమవారం ప్రతిక ప్రకటనలో తెలిపారు. కాలుష్యపు వెదజల్లే ఈ పరిశ్రమ వల్ల పర్యావరణంతో పాటు ప్రాణికోటికి ప్రమాదం పొంచి పొంచి ఉందని, ఆరంభం లోనే అడ్డుకుంటే పరిశ్రమ ఏర్పాటు నిలిచిపోతుంది లేని పక్షంలో ఒక్కసారి పరిశ్రమ ఏర్పాటు అయితే దానిని మనం ఏమి చేయలేమని, ప్రజలందరూ గ్రహించాలని, సిరిగిరెడ్డి మల్లారెడ్డి అన్నారు. ఈసదసుకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, ప్రజాప్రతినిధులు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యుఐ, మహిళా కాంగ్రెస్, ఎస్సీ సెల్, మైనార్టీ సెల్, ఎస్టీ సెల్, కిసాన్ సెల్ నాయకులు అధిక సంఖ్యలో అందరూ పాల్గొనాలని, సిరిగి రెడ్డి మాల్లారెడ్డి కోరారు.

### రామన్నపేటలో అంబుజా సిమెంట్ అనుమతులు నిలిపి వేయాలని కోరుతూ

## జిల్లా కలెక్టర్‌కు వినతి

రామన్నపేట, మేజర్‌న్యూస్ : రామన్నపేటలో అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీకి అనుమతులు నిలుపి వేయాలని కోరుతూ సోమవారం జిల్లా కలెక్టరేట్ జరిగిన గ్రీవెన్స్ డేలో రామన్నపేటకు చెందిన పర్యావరణ పరిరక్షణ సమితి రామన్నపేట ఆధ్వర్యం లో 11వ వార్డు 10వ వార్డు యువకులు, విద్యావంతులు మేధావులు కలెక్టర్ హనుమంత్ కే జెండగే కు వినతి పత్రాన్ని అందజేశారు. అంబుజా సిమెంట్ వద్దు పర్యావరణ ముద్దు అని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీలకతీతంగా యువకులు పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో వనం చంద్రశేఖర్, ఎండి యాసీన్ ఆమీర్, పెద్ద బోయిన మణి, మినుముల సందీప్, కందుల శివ ప్రసాద్, నంగునూరు క్రాంతి, కరీమొద్దీన్, శ్యామల సత్తయ్య, ఒంటెద్దు రమేష్, సెల్వన్, వడ్లకొండ సాయి, ధీరజ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## వెల్లంకిలో అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీకి వేతిరేకంగా నిరసన

రామన్నపేట, మేజర్‌న్యూస్ : మండలంలోని వెల్లంకి గ్రామంలో పర్యావరణాన్ని దెబ్బతీసి ప్రజల ప్రాణాలు తీసే ఆదానీ అంబుజా కాలుష్య సిమెంట్ ఫ్యాక్టరీని వ్యతిరేకిస్తూ, సోమవారం వెల్లంకి గ్రామంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గం సభ్యులు మేక అశోక్ రెడ్డి, వెల్లంకి మాజీ సర్పంచ్ నరసింహచారి, మాజీ ఎంపీటీసీ తిమ్మాపురం మహేందర్ రెడ్డి, సిపిఎం జిల్లా నాయకులు జెల్లెల పెంటయ్య, సిపిఎం మండల కార్యదర్శి బోడ్డపల్లి వేంకటేశం,వనం ఉపేందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గంజి నరసింహ, టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు పున వెంకటేశం, బిజెపి గ్రామ శాఖ అధ్యక్షులు మదూరి వెంకటేశ్వరరావు, టిడిపి మండల నాయకులు బర్ల గణేష్, పోచబోయిన మల్లేష్, డి.ఎస్.పి నాయకులు నరేందర్, మాజీ వార్డు సభ్యులు కన్నబోయిన రాజలింగం, నరకంటి నరేష్, ఎడ్ల సురేందర్ రెడ్డి, తాటిపాముల కిరణ్, వన ఉపేందర్, అవనగంటి నాగేష్, లక్ష్మయ్య, నరసింహ, స్వామి పాల్గొన్నారు.

### కోమ్మాయిగుండంలో శ్రీ దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాల

## లడ్డూను35 వేలకు దక్కించుకున్న బోయపల్లి రాములు గౌడ్

రామన్నపేట, మేజర్‌న్యూస్ : మండలంలోని కోమ్మాయి గుండంలో శ్రీ దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శోభాయాత్రను పూరస్కరించుకోని అమ్మవారి లడ్డూ వేలం నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామానికి చెందిన వ్యాపారవేత్త బోయపల్లి రాములు గౌడ్ లడ్డూను35 వేలకు దక్కించుకున్నారు, ఈసందర్భంగా భవాని లు బోయపల్లి రాములు గౌడ్ లావణ్య కుటుంబసభ్యులను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా అర్చకులు కోంగరి నర్సింహా, శ్రీ దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శోభాయాత్రను పూరస్కరించుకోని అమ్మవారి లడ్డూ ను దక్కించుకున్న బోయపల్లి రాములు గౌడ్ కుటుంబ సభ్యులు శ్రీ దుర్గాదేవి ఆశీస్సులతో సుఖసంతోషాలతో ఉండాలని ఆశీర్వదించారు.

## డిగ్రీ కళాశాల కళాశాలల నిరవధిక బంద్

మోత్కూర్, మేజర్‌న్యూస్ : గత మూడు సంవత్సరాలుగా ఫీజు బకాయిలు ప్రభుత్వం చెల్లించకపోవడానినిరసిస్తూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం స్థానిక శ్రీ సంతోష్, సాయిరాం డిగ్రీ కళాశాలల యాజమాన్యాలు నిరవధిక బందు పాటించారు. ఫీజు బకాయిలు చెల్లించకపోవడంతో కళాశాలలు నిర్వహించలేక స్థితిలో ఉన్నట్లు యాజమాన్యాలు వాపోయారు. ఫీజు బకాయిలు చెల్లించేంతవరకు కళాశాలలు నిర్వహించలేమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంతోష్ కళాశాల కరస్పాండెంట్ సిహెచ్ సత్యం గౌడ్, చైర్మన్ పి.సూరిబాబు శర్మ, ఆయా డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాల్‌లు ఆది నర్సింహా, బి.విజయ్, పి.రాజు, ఏ.విక్రం అధ్యాపకులు ఇస్తారి, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## రైతులు మద్దతు ధర పొందాలి

### తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెలు

శాలిగౌరారం, మేజర్‌న్యూస్ : ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని విక్రయించి రైతులు ప్రభుత్వం అందించే మద్దతు ధర పొందాలని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. ఐకెపి ఆధ్వర్యంలో గురజాలలో సోమవారం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అంతకుముందు మండల కేంద్రం లోని మార్కెట్ యార్డులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తాము పండించిన ధాన్యాన్ని దళారులకు అమ్మి నష్టపోవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యాన్ని అమ్మి ప్రభుత్వం నిర్దేశించిన మద్దతు ధర పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ తాళ్లూరి మురళి, మండల తహసిల్దార్ యాదగిరి, ఏపీఎం జానకి, జిల్లా ఉపాధ్యక్షులు అన్నే బోయిన సుధాకర్, మండల పార్టీ అధ్యక్షుడు సమరం రెడ్డి, పిఏసిఎస్ సీఈఓ నిమ్మల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# కుక్కల ఆసుపత్రిని రద్దు చేయండి

## – దయ్యాల నరసింహ



భువనగిరి, మేజర్‌న్యూస్ : హనుమాపురం గ్రామంలో సర్వేనెంబర్ 28లో కుక్కలకు సంబంధించిన ఆసుపత్రిని ఎలాంటి సమాచారం లేకుండా, గ్రామసభ తీర్మానం లేకుండా పాలకుల ఇష్టానుసారంగా మున్సిపల్ అధికారులకు భూములు ఇవ్వడం జరిగిందని, అధికారులు కుక్కలకు సంబంధించిన నిర్మించడం జరిగిందని, కుక్కల ఆపరేషన్ పేరుతో గ్రామాల్లో, పట్టణాల్లో కుక్కలను పట్టుకొచ్చి గల కుక్కలకు పట్టుకొచ్చి ఒక గ్రామంలో విడిచిపెట్టడం వల్ల వందల అదుపుతలు గ్రామ ప్రజల పై గొర్రెలపై దాడులు చేస్తున్నాయని ఆరోపించారు. కొన్ని కుక్కలు ఆ ప్రాంతంలో చనిపోవడం వల్ల ఆ ప్రాంతం అంతా దుర్వాసన వెదజల్లడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారన్నారు. ప్రాంతమంతా దుర్వాసనతో నిండిపోయి దగ్గరలో ఉన్న స్మశాన వాటికకు మల్లన్న గుడికి ఎల్లమ్మ గుడికి కాటమయ్య గుడి ఆంజనేయ స్వామి విగ్రహం వద్దకు వ్యవసాయ పొలాలకు పరిస్థితి నెలకొంది అన్నారు. ఆస్పత్రిలో పనిచేసే సిబ్బంది దొంగతనాలకు అలవాటు పడ్డారు ఆస్పత్రి నిర్మాణం ప్రమాదకంగా ఉన్నందున వెంటనే ఆసుపత్రి నిర్మాణాన్ని రద్దుచేసి గ్రామ ప్రజలను కాపాడాలని, గొర్రెల దొంగతనాలను నివారించి, గోర్ల కాపరులకు న్యాయం చేయాలని, కుక్కల ఆస్పత్రికి హన్మాపురం గ్రామం నుంచి తొలగించాలని వివిధ పార్టీలకు చెందిన వారందరూ డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దెయ్యాల నరసింహ, నాగపురి దేవేందర్,గోమరి ఎల్లారెడ్డి, బూరుగు మణికంఠ, రాపాక కృష్ణ, బండి శ్రీనివాస్, రంగ నారాయణ, తునికి శంకర్ చారి, నాగపూరి కొండల్, దుర్గం నర్సింహా, ఉడుత శ్రీను నాగపూరి సత్యనారాయణ, రంగ స్వామి పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములను పేదలకు పంచాలి

భువనగిరి, మేజర్‌న్యూస్ : సోమవారం మండల పరిధిలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో సిపిఎం గ్రామ శాఖ 10వ మహాసభ సీనియర్ కామ్రేడ్ కొండ అశోక్ అధ్యక్షతన జరగగా ఈ మహాసభకు ముఖ్య అతిథిగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ వేంటనే అమలు చేయాలని అన్నారు. గత బిఆర్ఎస్ పది సంవత్సరాల పాలనలో ఇండ్లు, రేషన్ కార్డులు, అర్హత కలిగిన వారికి పెన్షన్లు ఇవ్వలెదని అన్నారు. ఈ ప్రభుత్వమన్న ఇచ్చి వాగ్దానాల ప్రకారం ఇండ్లు, రేషన్ కార్డులు, పెన్షన్, అందరికీ రుణమాఫీ వెంటనే ఇవ్వాలని, గ్రామంలో ఇండ్లు ఇండ్ల స్థలాలు లేని ప్రతి కుటుంబానికి 259 సర్వే నెంబర్‌లోని ప్రభుత్వ భూములలో 200 గజాల ఇంటి స్థలం ఇచ్చి, ఇంటి నిర్మాణానికి రూ.10 లక్ష రూపాయలు ఇవ్వాలని సూచించారు. గ్రామాలలో సర్పంచులు లేకపోవడంతో గ్రామంలో అభివృద్ధి కుంటుపడి ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. మంచినీళ్లు , డ్రైనేజీ, విద్యుత్ దీపాలు సరిగా లేకున్నా రాకున్నా ప్రజలు ఎవరికి చెప్పాలో అర్థం కావడం లేదని పంచాయతీ కార్యదర్శులను అడిగితే నిధులు లేవని సమాధానం తప్ప పరిష్కారం చేసే పరిస్థితులు లేరని ఆవేదన వెలుబుచ్చారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే సర్పంచుల, ఎంపిటిసీల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. రానున్న కాలంలో ప్రభుత్వ హామీల అమలుకై సిపిఎం ఆధ్వర్యంలో పోరాటాలను కొనసాగిస్తామని నర్సింహ తెలియజేశారు. ఇంకా ఈ మహాసభలో సిపిఎం మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ్మా, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కొండమడుగు నాగమణి, శాఖ కార్యదర్శి కూకుట్ల కృష్ణ, కొండ లక్ష్మయ్య, కాసారం మల్లయ్య, కొండ హైమావతి, కూకుట్ల చొక్కాకుమారి తదితరులు పాల్గొన్నారు.



# భక్తి శ్రద్ధలతో దుర్గాదేవి నిమజ్జన వేడుకలు



రాజాపేట, మేజర్‌న్యూస్ : రాజాపేట మండలంలో వివిధ గ్రామాల్లో దుర్గాదేవి నిమజ్జనం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. రఘునాధపురం గ్రామంలో రామాలయం వద్ద ఏర్పాటుచేసిన దుర్గాదేవి మండపంలోభక్తులు ప్రత్యేక పూజలు చేశారు. దుర్గాదేవి విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించిన వాహనంలో పెట్టి శోభాయాత్ర నిర్వహించగా, మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. దూది వెంకటాపురంలో యువసేన 2001 ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దుర్గాదేవి మండపం వద్ద బుర్రకథ, భాగవతం వంటి గ్రామీణ కళాకారులనుఘనంగా సన్మానించారు. అనంతరం విగ్రహాలను చెరువులో నిమజ్జనం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కిసాన్ సేల్ రాష్ట్ర కార్యదర్శి బుడిగె పెంటయ్య గౌడ్, బల్ల యాదవ్,బింగి రమేష్, వస్పరి మహేష్,గణేష్ తదితరులు పాల్గొన్నారు.

***మర్రిగూడ :*** మండల కేంద్రంలో ప్రతిష్టించిన దుర్గామాత నవరాత్రి పూజలు



అందుకొని సోమవారం శ్రీ వాసవ కన్యకా పరమేశ్వరి కమిటీ ఆధ్వర్యంలో శోభ యాత్ర ఘనంగా నిర్వహించారు. ఆలయం నుండి మర్రిగూడ మండల కేంద్రంలో పురవీధులలో ఆ కమిటీ సభ్యులు మాత పాటలతో కోలాటాలు వేస్తూ శోభయాత్ర నిర్వహించారు. కుటుంబ సభ్యులతో అందరూ మమేకమై సంప్రదాయ వస్త్రాలంకరణలో బతుకమ్మ తరహాలో భక్తిశ్రద్ధలతో దుర్గాదేవి ప్రతిమ ముందు ఆటలు ఆడారు. దుర్గామాత శోభయాత్ర అనంతరం నిమజ్జన కార్యక్రమం విజయవాడలో నిర్వహిస్తున్నట్లు కమిటీ నిర్వాహకులు తెలిపారు.

***చింతపల్లి :*** శరన్నవరాత్రులు ముగింపు సందర్భంగా దుర్గామాత శోభయాత్ర



ఘనంగా నిర్వహించారు. గోడకొండ్ల, మాల్ వెంకటేశ్వర్ నగర్ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ఏర్పాటు చేసిన దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరము శోభయాత్రకు బయలుదేరారు. పురవీధుల గుండా ఊరేగించారు. ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, వ్యాపారస్తులు, గ్రామ ప్రజలు, పురహితులు శ్రీకాంత్ శర్మ తదితరులు పాల్గొన్నారు. మాల్ శ్రీ గాయత్రి పీఠంలో ఏర్పాటు చేసిన దుర్గామాతకు వేద బ్రాహ్మణులు శ్రీ క్రివిడి సాయిబాబా శాస్త్రి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం నిమజ్జనం నిమిత్తము నాగార్జునసాగర్‌కు బయలు దేరారు. అదేవిధంగా తీదేడు గ్రామంలో దుర్గామాత శోభయాత్ర కన్నుల పండుగగా నిర్వహించారు. మాజీ సర్పంచులు జితేందర్ రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, గ్రామ పెద్దలు, భక్తులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మోత్కూర్ హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు ఎదుట దొంగతనం

మోత్కూర్, మేజర్‌న్యూస్ : మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలోని హెచ్డిఎఫ్సి బ్యాంక్ ఎదుట గుర్తు తెలియని వ్యక్తులు బైక్ కవర్‌లో పెట్టిన 50,000 ఎత్తుకెళ్లిన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని పొడిచేడు గ్రామానికి చెందిన ఓర్చు రాజు సోమవారం బ్యాంకులో డబ్బులు వేసేందుకు తన బైక్ కవర్లో రూ 50,000లు తీసుకొని వచ్చినట్లు, బ్యాంకులోకి వెళ్లి వచ్చేలోగానే బైక్ కవర్లో ఉన్న డబ్బులు మాయమైనట్లు తెలిపారు. పోలీసులకు ఫిర్యాదు చేయడంతో సీసీ కెమెరాలను పరిశీలిస్తున్నారు. దొంగతనంకు సంబంధించి దర్యాప్తు చేస్తున్నారు.

# తటవర్తి గురుకులం అవధానార్చన

## ఆకట్టుకున్న పదమూడేళ్ళ వింజమూరి సంకీర్త్ అష్టావధానం



చింతపల్లి, మేజర్‌న్యూస్ : ఆస్ట్రేలియాకు చెందిన తటవర్తి గురుకులం గురువు " అవధానార్చన భారతి "బ్రహ్మశ్రీ తటవర్తి కళ్యాణ్ చక్రవర్తి" ఆధ్వర్యంలో చి. వింజమూరి సంకీర్త్ ప్రథమ అష్టావధానం తేది : 12-10-2024, శనివారం విజయదశమి రోజున జూమ్ వేదికగా జరిగింది. నల్లగొండ జిల్లా, చింతపల్లి మండలం వింజమూరు గ్రామంలోని శివ - ఆంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణం నుండి పాల్గొన్న ఈ అవధానం భారత కాలమానం ప్రకారం మధ్యాహ్నం ఒంటిగంట కు ప్రారంభమైన ఈ అష్టావధానం సాయంత్రం ఐదు గంటల వరకు అంతర్జాల వేదికగా కొనసాగింది. హైదరాబాద్ అమీర్పేట లో ఉంటూ ఎనిమిదవ తరగతి చదువుతున్న పదమూడేళ్ళ చి. సంకీర్త్ అవధానానికి సంకీర్త్ పద్యగురువు, ఆస్ట్రేలియా లోని తటవర్తి గురుకులం గురువు, అవధాని తటవర్తి శ్రీ కళ్యాణ్ చక్రవర్తి సంచాలకులుగా వ్యవహరించారు. అవధానం లో "భీముడు జంపె రావణుని భీకర లీల మహోగ్ర తేజుడై" అని బృందావనం రమణ కుమార్ ఇచ్చిన సమస్యకు బాలావధాని "క్షేమము గూర్చగా ధరకి శ్రీయుత రూపము నెత్తె భూతలిన్, ధామముగాను వెల్గు వరదాయకుడై రణధీరయోగియై, స్వామిగ లోక రక్షణ కు సంతసమొంద రణాన రాముడే, భీముడు జంపె రావణుని భీకర లీల మహోగ్ర తేజుడై, అని చక్కగా పూరించారు బాలావధాని సంకీర్త్. డా. సురేశ్ బాబు దత్తపది అంశంలో "కరి వరి మరి తరి" పదాలు ఇచ్చి అమ్మవారిని వర్ణించమని అడగగా "దేవి శ్రీకరి శాంకరి దివ్యవాణి
నీదు సేవను తరియించి విత్యముగను
లోకమును గావ రిపులను రూపుమాపి
కావుమమ్మ ధరన్ మరి కరుణ జూపి అంటూ పూరించాడు. కృష్ణవంశీ పాలకొల్లు వర్ణన అంశంలో ఉయ్యాల సేవ వర్ణన అడుగగా "వెంకటాచలమని వేంకటేశుని గొల్చి , ఊయలూపుచుండ హాయిగాను, భక్తులకు వరముగ భవ్య స్వరూపమై, వెలసినట్టి దేవ వినయ నుతులు" అంటూ చక్కగా వర్ణించారు. అష్టావధాని డా. బోరెల్లి హర్ష నిషిద్ధాక్షరి అంశం సరస్వతీ వర్ణన చక్కగా సాగింది, శ్రీశాబ్దీ వాగ్భావా, ఈశామణి నీల వేద్యవే కవి నవధీ, శ్రీశారద నినుగొల్తును, దేశమ్మున విద్యనొసగి దీవెనలిడుమా అంటూ నిషిద్ధాలను అధికమించి ఎంతో అనుభవమున్న అవధానిగా చక్కని పద్యాన్ని పూరించి అందరి అభినందనలు చూరగొన్నాడు. న్యస్తాక్షరి లో డా. వేంకట సీతారామ దీక్షితులు ఒకటవ పాదంలో మొదటి అక్షరం శ, 2వ పాదంలో 2వ అక్షరం మ, 3వ పాదంలో 11వ అక్షరం సా, 4వ పాదంలో 19వ అక్షరం పా వచ్చే విధంగా దుర్గాపూజ ను వర్ణించమని అడుగగా "శమియగు నీ స్వరూపము సుశక్తినొసంగగ దివ్య మాతవై
గమనము దెల్పుచున్ సుమతి కామితదాయిని సింహవాహిని
సమత వహించుదేవతగ సారమునిచ్చుచు మమ్ముగావవే
మమతయె పొంగగా ధరణు మానితమూర్తి ముదంబు పాడెనే అంటూ పూరించాడమే కాకుండా ధారతో కూడిన ధారణ చేసి అందరి మనసులను ఆకట్టుకున్నాడు. వీటితో పాటు పాలూరి వెంకటరాజు అడిగిన ఆశువు, కుమారి ఆరేటి నిత్యశ్రీ, చి. ముక్తేశ్వర్ ఆరేటి లు ఇచ్చిన చిత్రాలకు పద్యం చెప్పడంతో పాటు మద్యమద్యలో అవధాని ఏకాగ్రతకు భంగం కలిగించేలా డా. రాయవరం రఘునందన్ అప్రస్తుత ప్రసంగం లో పలు ప్రశ్నలు సంధించారు. ఈ సందర్భంగా జూమ్ ద్వారా శతావధాని ఆముదాల మురళి, నా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు గోగులపాటి కృష్ణమోహన్, సురేంద్ర నాథ్, ఉషా శ్రీధర్ (యు. ఎస్.) వడుగురు మూర్తి ప్రభృతులు పాల్గొని అవధాని కి అభినంధన పూర్వక ఆశీర్వచనం అందజేశారు. ఈ కార్యక్రమంలో వింజమూరి సంకీర్త్ తాతయ్య నానమ్మ లు వింజమూరి నర్సింహమూర్తి, హేమలత, తల్లిదండ్రులు తేజు, భార్గవ్ లతో పాటు కుటుంబ సభ్యులు వింజమూరి రామన్న, కృష్ణమూర్తి, నాగన్న, కిరణ్, మురళి తదితరులు పాల్గొన్నారు.

సూర్య



# జావిని లింగారెడ్డికి నివాళు లర్పించిన మేరెడ్డి శ్యాంప్రసాద్ రెడ్డి



మునుగోడు, మేజర్ న్యూస్ : మండలంలోని ఇప్పర్థి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జావిని లింగారెడ్డి ఇటీవల మరణించారు. విషయం తెలుసుకున్న రిటైర్డ్ ఇంజనీర్ మేరెడ్డి శ్యాంప్రసాద్ రెడ్డి సోమవారం జావిని లింగారెడ్డి దశదినకర్మ హాజరై శ్రద్ధాంజలి ఘటించి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి బూడిద లింగయ్య యాదవ్, మేరెడ్డి ప్రవీణ్ రెడ్డి, చీమల రాజు యాదవ్, మద్దిచంద్రారెడ్డి, చీమల లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మాతృసేవా సమితి ఆధ్వర్యంలో
# మృతురాలి కుటుంబానికి బియ్యం అందజేత




బీబీనగర్, మేజర్‌న్యూస్ ః మండలంలోని వెంకిర్యాల గ్రామంలో ఇటీవల ఆకుల విజయ మరణించారు. ఆదివారం కుటుంబ సభ్యులు విజయ దశదిన కర్మ నిర్వహించారు. శ్రీ మాతృ సేవా సమితి ఆధ్వర్యంలో మృతురాలి కుటుబ సభ్యులను పరామర్శించి 50 కేజీల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ మాతృసేవా సమితి అధ్యక్షులు, మాజీ వార్డు సభ్యులు తలారి మల్లేష్, సత్యనారాయణ, చింతల మహిపాల్ రెడ్డి, జంగయ్య, కంటే మహేష్, అనిల్, టంగుటూరి గణేష్, టంగుటూరి శివ, కాశి విశ్వనాథ్, జిల్కపల్లి అశోక్, నకిర్త శ్రీనివాస్, అరిగి లింగం, శ్రీరామ్, భాస్కర్, చింతల సురేందర్, ఉప్పల వెంకటేష్, సుర్వి భాస్కర్, శ్రీరాములు, స్వామి, వెంకటేష్, చిలుగురాజు విజయ్, చెరుకు ఎల్లేష్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# కబడ్డీ క్రీడలో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం

నడిగూడెం, మేజర్ న్యూస్: సూర్యాపేట జిల్లా నడిగూడెం మండల కేంద్రంలో దసరా పర్వదినం పురస్కరించుకొని కొల్లు పాపయ్య చౌదరి ఉన్నత పాఠశాలలో నడిగూడెం కబడ్డీ యూత్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో నిర్వహించిన కబడ్డీ పోటీలలో గెలిపొందిన విజేతలకు శనివారం బహుమతులను అందజేశారు. ప్రథమ బహుమతి 15000/- నడిగూడెం జట్టుకు, రెండవ బహుమతి 10000/-శ్రీరంగాపురం జట్టుకు, మూడవ బహుమతి 8000/-తెల్లబల్లి జట్టుకు, నాలుగోవ బహుమతి 5000/-బృందావన పురం జట్టుకు, ఐదవ బహుమతి 3000/- వివిఆర్ మెమెరియల్ నడిగూడెం జట్టుకు, ఆరోవ బహుమతి2000/-క్రేజీ బాయ్స్ నడిగూడెం జట్టులకు నగదుతో పాటు షీల్డ్ లను బహుమతి దాతలు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకటరెడ్డి, నడిగూడెం పిఎసిఎస్ మాజీ చైర్మన్ పుట్టా రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు దున్న శ్రీనివాస్, వేపూరి సుధీర్, దాతలు పసుపులేటి శ్రీనివాస్, పల్లపు శ్రీనివాస్, దాసరి శ్రీకాంత్ దున్న శ్రీకాంత్, ఏలుగూరి కిరణ్, నాయకుల గుండు గోపి, ఎలుగూరి నాగరాజ్, రిటైర్డ్ వ్యాయామ ఉపాధ్యాయులు షేక్ హుబీబుద్దీన్, వ్యాయామ ఉపాధ్యాయులు పల్లపు నాగేశ్వరావు, ఏలూగూరి సతీష్, దున్న ప్రమెడ్ పాఠశాల ఉపాధ్యాయులు షేక్ మేరాజ్ ద్దీన్, నిర్వాహకులు సాయి కరుణాకర్ వీరేశం మల్లి, సందీప్, శ్రీకాంత్ నరసింహ, చారీ చింటూ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# మంగళవారంలోగా ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటు చేయాలి

## జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి



*నల్గొండ జిల్లా బ్యూరో*

మంగళవారంలోగా ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం అయన కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. అనంతరం వివిధ అంశాలపై జిల్లా అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామస్థాయిలో గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి చైర్మన్‌గా, స్వయం సహాయక మహిళ సంఘాల నుండి ఇద్దరు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఇతరుల నుండి ముగ్గురు, కన్వీనర్‌గా గ్రామ పంచాయతీ కార్యదర్శితో గ్రామస్థాయిలో ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు చేయాలని, అలాగే మున్సిపల్ పట్టణ స్థాయిలో వార్డ్ కౌన్సిలర్ లేదా ప్రత్యేక అధికారి చైర్మన్‌గా, స్వయం సహాయక మహిళా సంఘాల నుండి ఇద్దరు, ఎస్‌సి, ఎస్టీ, బీసీ, ఇతరుల నుండి 3, వార్డు అధికారి కన్వీనర్‌గా ఉండేలా వార్డు కమిటీలను ఏర్పాటు చేయాలని, ఈ మొత్తం ప్రక్రియ మంగళవారం నాటికి (14.10.2024) పూర్తి చేయాలని ఆదేశించారు. గతంలో ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు ఇచ్చి బ్యాంకు మార్టి గేజ్ నుండి రిలీజ్ ఆయన పట్టాలను మండలాలు, గ్రామాల వారిగా జాబితా రూపొందించి సిద్ధంగా ఉంచాలని చెప్పారు. పది రోజుల్లో ఈ ప్రక్రియ పూర్తి కావాలన్నారు. ఈ విషయంపై మండల ప్రత్యేక అధికారులు ఈ నెల 16న వారి మండలాలకు వెళ్లి పర్యవేక్షించాలని చెప్పారు. జిల్లాలో తక్షణమే నిర్దేశించిన చోట ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని ఆదేశించారు. డబల్ బెడ్ రూమ్ ఇండ్లు పూర్తయిన చోట లబ్ధిదారుల జాబితాను పారదర్శకంగా రూపొందించాలని చెప్పారు. ప్రజావాణి కార్యక్రమం ద్వారా స్వీకరించిన ఫిర్యాదులన్నింటిని వెంటనే పరిష్కరించాలని, ఫిర్యాదులు పెండింగ్‌లో ఉంచవద్దని తెలిపారు. ఈ సోమవారం మొత్తం (34) మంది ఫిర్యాదులుదారులు వారి ఫిర్యాదులను సమర్పించగా అందులో రెవెన్యూ శాఖకు సంబంధించి (24), ఇతర శాఖలకు సంబంధించి (10) ఫిర్యాదులు ఉన్నాయి. అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.

# కంకణాల దశరథమ్మ పెద్దకర్మలో పాల్గొన్న నాయకులు

## నివాళులర్పించిన శాసన మండలి చైర్మన్ గుత్తా



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మాజీ జెడ్పిటిసి కంకణాల వెంకట్ రెడ్డి తల్లి దశరథమ్మ పెద్దకర్మ కార్యక్రమంలో పలువురు పాల్గొని నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు రామావత్ రవీంద్ర కుమార్, కంచర్ల భూపాల్ రెడ్డి, శేఖర్ రెడ్డి, గాదరి కిషోర్, కంకణాల ప్రవీణ వెంకటరెడ్డి బంధువులు, ఏడు దొడ్ల శ్వేతా రవీందర్ రెడ్డి, శేఖర్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, శ్రేయోభిలాషులు, చింతపల్లి మండల బిఆర్ఎస్ నాయకులు, వివిధ పార్టీల నాయకులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ జెడ్పిటిసిలు, మాజీ ఎంపీపీలు, గ్రామస్తులు ఉన్నారు.

# పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం

## మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి

చింతపల్లి, మేజర్‌న్యూస్ : పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని, ఎవరు అధైర్య పడవద్దని, వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వం అని మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి అన్నారు. సోమవారం మదనపురం దశరథ గార్డెన్లో ఏర్పాటుచేసిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకటరెడ్డి తల్లి దశరథమ్మ పెద్దకర్మ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు రమావత్ రవీంద్ర కుమార్, శేఖర్ రెడ్డి, గాదరి కిషోర్, కంచర్ల భూపాల్ రెడ్డి, బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు, చింతపల్లి మండల నాయకులు తదితరులు ఉన్నారు.



# హిందూ దేవాలయంల పవిత్రను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంల పై ఉంది

## పాలకూరి రమాదేవి



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : రాబోయే తరాల వారికి హిందూ ధర్మాన్ని, హిందూ దేవాలయాల పవిత్రతను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని రాష్ట్రీయ హిందూ వాహిని సంఘటన మహిళా అధ్యక్షురాలు పాలకూరి రమాదేవి కోరుతూ, తిరుమల వేంకటేశ్వర స్వామిని తమ కుటుంబ సమేతంగా దర్శనం చేసుకోవడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ మన పూర్వీకులు పెద్దలు వందల సంవత్సరాల క్రితమే ఆలయాలను నెలకొల్పి, ఆలయాల పవిత్ర తను, ఆలయాల సంబంధించినటువంటి స్థలాలను మనకు అందించడం జరిగిం దని ఇట్టి పవిత్రతను హిందూ ధర్మాన్ని ఆలయాల సంపదను రాబోయే తరాలకు అందించడానికి హిందూ సమాజం సంఘటితంతో ముందుకు వెళ్లాలని రాష్ట్రీయ హిందూ వాహిని సంఘటన మహిళా జిల్లా అధ్యక్షురాలు పాలకూరి రమాదేవి తెలిపారు.

# మృతునికి సంతాపం తెలిపిన కంచర్ల భూపాల్ రెడ్డి



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : వెలిమినేడు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు పైళ్ళ నర్సిరెడ్డి మృతి పట్ల సంతాపం తెలియజేస్తూ వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించిన నల్గొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ రెగట్టే మల్లికార్జున్ రెడ్డి గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీశైలం, మాజీ ఎంపీటీసీ దేవరపల్లి సత్తిరెడ్డి సీనియర్ నాయకులు. కార్యకర్తలు పాల్గొన్నారు.